ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంచిక

ఆదివారం 5-9-1965

"నన్ను క్షమించవా"

—ఆర్. విశ్వం

"శోభ గురించి నీ ఉద్దేశం ఏమిటి రవీ!" టీకప్పు బల్ల మీద పెడుతూ అన్నాడు రాజు.

"అదేమిటి రాజూ, అలా అడుగుతావ్!" అన్నాను.

"ఏమీ అలా అడగటంలో తప్పేముంది!" విడిపోయిన బాకీ కాగితాల్లోకి చూస్తూ అన్నాడు రాజు.

"శోభ విషయంలో నాకు ప్రత్యేకమయిన ఉద్దేశం నీ. ఎలాంటి భావం గానీ లేదు. నాకు మీరు ఎంతో ఆమె కూడా అంతే!"

"అక్కడే పొరబడుతున్నావ్! శోభ పట్ల నీకు ప్రత్యేకమైన అభిమానం చూస్తున్నాను!"

"మీరూ ఒప్పుకోరు! అమాటకొస్తే మీరంతరూ నన్ను లైక్ చేయడంలేదా? నాకిట్టి అభిమానం చూపటంలేదూ?"

"నాకు శోభ మీద ప్రేమ పడి తగులుతుంది."

"అయితే అడ్వాన్సు. అందులో తప్పేముంది?"

"ఉంటాంటప్పుడు ఆమె నిన్ను ప్రేమిస్తుంటే అనుకోకూడా!"

"అంత మాత్రానికే అది ప్రేమ అని ఏమీ ఊహించగలిగావ్!"

"అయితే ఒక్కసారి గుప్పెడు శోభకు దూరంగా ఉండాలి." అన్నాడు రాజు.

"ఎందుకు?" ప్రశ్నార్థకంగా రాజు మొహంకేసి చూశాను.

"అసలు శోభ గురించి నీకేమీ తెలీదు. తెలుసుకున్నాక ఆమెను కన్నెత్తికూడా చూడవు" అన్నాడు రాజు.

"నీ నన్న మాటలకు అర్థంలేదు" అన్నాను.

"శోభగురించి బజారో పరిక్షాబాడి వడిగితే తెలుస్తుంది!"

"నాలో ఉత్సాహం హెచ్చింది. "నీవన్నీ కూడాకు అర్థం లేదు రాజూ, నేవెళ్తాన్నా!" అంటూ బిల్లు చెల్లించి బయటకు వచ్చేశాను.

"శోభ మా ఆఫీసులో సైపీస్టు. ఇద్దరూ కూడా పరిచయం మామూలుగానే అయింది. ఒకరోజు పొయంత్రం నా పని పూర్తవగానే "రవిగారూ, కాస్త ఈ స్టేటుమెంట్ టైప్ చేసి పెట్టండి! నాకు కాస్త అర్జంటుపనుంది. నేను వెళ్ళాలి!" అంటూ నా ముందర పెట్టింది.

అక్షరంతరం చెప్పక నేనిపెట్టాను. అది మా పరిచయానికి నాంది.

ఒకరోజు ఆఫీసు అయిపోయింది నేనూ, శోభ బస్టాప్ దగ్గిర వెళ్ళి నిలబడ్డాము బస్సు కోసమని ఇంకా కాలా టైముంది.

"రాజుగురించి నీ ఉద్దేశ్యం ఏమిటి రవీ" అంది శోభ

కాస్సేపు సందిగ్ధావస్థలో పడ్డాను "తుమర్థ అతని పోవర్తనలో మార్పు వచ్చింది" అన్నాను.

"అంటే?" అంది శోభ.

"ఏమో నాకో మాత్రం అంత చనువుగా ఉండడం లేదు."

"అందుకు కారణం నాకు తెలుసు!" అంది శోభ.

"ఏమిటది?"

"నీవు నాతో అతి పన్నిహితంగా ఉండడమే కారణం!"

"ఓహో! అదీ సంగతన్నమాట"

అంతలోనే "హాల్లో! రవీ, శోభా మీరిద్దరూ యిక్కడే ఉన్నారా? మీ యిద్దర్ని యిలా చూస్తూంటే నాకెంతో సంతోషంగా ఉంది!" అన్నాడు రాజు

శోభనా ముఖంవైపు చూసి తలవంచుకుంది రాజు ఆ మాటలు ఎందుకన్నాడో అర్థంకాలేదు నాకు. ఈలోగా బస్సు వచ్చింది. నేనూ శోభా ఎక్కాము. రాజు సైకిలు మీద వెళ్ళిపోయాడు.

* * *

ఒకపారి పైపింగ్ పెక్షనులో ముగ్గురమూ పైపు తెస్తున్నాము. కాస్సేపటికి ఎక్కడో ఒక అందమైన అమ్మాయి కాబిన్ లోకి అడుగుపెట్టింది. నేనూ శోభా ఆశ్చర్యపోయాం. ఎవరా ప్రొత్తమనిషి.

"హాల్లో పద్మా! ఎప్పుడొచ్చావ్? అంటా కులాసాయేనా?" అంటూ కుర్చీలో నుండి లేస్తూ "ఎక్స్క్యూజ్ మీ రవీ అండ్ శోభా కాస్త ఈ రెండు లెటర్స్ టైపూ చేసి పెట్టండి ప్లీజ్! ఇప్పుడే వస్తాను, రెండు కాగితాలు చెరో బల్లమీద పారేసి "పద పద్మా!" అంటూ బయటికి వెళ్ళిపోయాడు.

శోభ వళ్ళు వెళ్ళినవేపే చూస్తూ ఉండిపోయింది

కొన్ని క్షణాలు మౌనంగా గడిచిపోయాయి.

"బాగానే ఉంది ఈయన వరస!" అంది శోభ అదోరకంగా ఉన్నట్టుంది

"ఎందుకు శోభా!" అన్నాను,

"ఏందుకేమిటి! తనకు బాధ్యతలేనట్టు మన మీద ఎలా వదిలి వెళ్ళడో మనల్ని అతడు కమాండ్ చేస్తున్నట్టు"

"అలా అనకోవడం అంత బాగుండదేమో! ఎవరో తెలిసిన వారు గావటన్న మన మధ్య ఉన్న స్నేహం కొద్దీ మనకు పనిచెప్పి వెళ్ళాడు."

"పోనీ ఆ అమ్మాయికైనా జ్ఞానం ఉండక్కర్లా!

"అదేమిటి శోభా, దూరపు బంధువు కావచ్చు. కాంటీన్‌కు తీసుకు వెళ్లాడేమో! అందులో తప్పేముంది! ఎంత నుంది వెళ్ళటం లేదూ?"

"ఆయన పరిస్థితి నీకు తెలియదురవీ! ఇవాళ ఇదేమీ కొత్తకాదు ఆయనకు ఇలాంటి స్నేహితురాళ్ళు బోలెడు మంది! నీవు ఇక్కడికి వచ్చి సంవత్సరమే అయింది. కాని నేను, అతడు ఉద్యోగంలో చేరకముందునుండి ఉంటున్నాను

కథానిక

తెలుసా!" అంది శోభ.

ఆ తర్వాత గంటన్నరకు రాజు వచ్చాడు "చాలా థాంక్స్ మీ యిద్దరికీ!" అంటూ కుర్చీలో కూర్చున్నాడు

* * *

కొన్ని దినాలు గడిచిపోయాయి నాకూ, శోభకు మధ్య పన్నిహితం ఎక్కువయింది ఇద్దరంకలిసే కాంటీనుకు వెళ్ళుతూ ఉండేవాళ్ళం ఆఫీసుఅవగానే ఇద్దరంకలిసే యింటికి వచ్చేవాళ్ళం, దారిలో మమ్మల్ని మింగేస్తున్నట్లుగా చూసేవారెందరో.

పొయంత్రం ఆఫీసు అయిపోయింది. నేనూ, శోభా బస్సుస్టాప్ దగ్గిర నిలబడ్డాం.

అంతలోనే మాముందు ఒక ఫియట్ కారు వచ్చి ఆగింది. అందులోంచి ఒక వ్యక్తి తల బయటకుపెట్టి "హాల్లో శోభాదేవి గారూ! వస్తారా!" అంటూ దోరు తెరిచాడు.

"ఎవ్వే! బస్సు వస్తూందిగా ఇప్పుడు" అంది శోభ.

"అయినా పరవాలేదు రండి. మీకు లైనువుతూంది" అన్నాడాయన వ్యక్తి.

శోభ నావేపుచూసి 'వస్తా రవీ! మరేమీ అనుకోకూడదు!" అంటూ వెళ్ళి కారులో కూర్చుంది.

ఇక్కడ కాలం నిశ్చలమైపోయాను, వెనకనుండి ఎవరో భుజంమీద చేయి వేసేదాకా మైకంలోంచి తేరుకోలేకపోయా! తిరిగిచూశాను. రాజు! నవ్వుతూ అన్నాడు "అరే శోభ అతడితో వెళ్ళిపోయిందా?" అన్నాడు అదో మాదిరిగా

"అవును?" అనిమాత్రం అనగల్గాను.

"రా రవీ కాఫీతాగి వెడదాం." అంటూ హోటలుకు తీసుకువెళ్ళాడు రాజు.

పరిధ్యానంగా కాఫీ సిప్ చేస్తున్నాను.

"అదంతా మామూలుయేలే రవీ!" అన్నాడు రాజు.

"ఏం?" అన్నాను,

"ఇంచాక నువ్వు కళ్ళతో చూసిన దృశ్యం"

"ఊ"

"అవతలవెవరో తెలుసా?"

"ఊహూం తెలీదు."

"తెలిసే కాధ పడతావేమో! పోనీ ఎందుకులే ఆ విషయాలన్నీ ఇప్పుడు!" అంటూ పద్దంటూంటే బిలు చెల్లించి బయటకు వచ్చాడు రాజు మౌనంగా రాజును అనుసరించాను,

* * *

"సాయంత్రమయింది వెలుగును పారద్రోలి సంధ్యా కాంతులు వ్యాపిస్తున్నాయి

పబ్లిక్ గార్డెన్స్‌లో ఒకమూల కూర్చున్నాను దూరంగా ఉన్నాడాయన. గంటలెస్తూ ఆడుకుంటూన్న పిల్లలనేసి చూస్తూ—

ఆ పయత్నంగా ప్రక్కకు తిరిగి చూశాను శోభ! కూర్చునుంది

"ఎంతసేపయింది శోభా నీవువచ్చి?" అన్నాను.

"అయిదు నిమిషాలయింది"

సాయం సమయపు ప్రకృతి అందాలలో శోభ ఎదురుగా అందంగా కనబడింది నిర్నిమేష దృక్కులతో శోభను చూస్తూంటే జాలోని మధుర భావాలు పొంగాయి

"శోభా!" అన్నాను కంపిస్తూన్న కంఠంతో.

"ఏమిటి!" అంది వెన్నుదిగి.

శోభా నీ నిర్మల ప్రేమ భావాయలేకుండా నేను బ్రతకలేనేమో అనిపిస్తుంది నా జీవితానికి నీవే ఆధారం నీవులేక జీవితం నిస్సారం! అపరిపూర్ణం అంధకారమయం!" నాలోని భావోద్వేగాన్ని అణచుకోలేకపోయాను.

శోభ మాట్లాడలేదు, కాని భావప్రవాహం పొంగిపొరలింది. వెంటనే ఆమె నేత్రాంచాలల్లోనుండి కొన్ని బిందువులు జలజల రాలాయి.

నామనసు బాధపడింది దగ్గరకుజరిగి శోభను గట్టిగా కౌగలించుకున్నాను ఆ ఆనంద పారవశ్యంలో అలా ఎంతసేపు ఉన్నానో తెలియదు.

ఒక్కసారి శోభ నా కౌగిటిలోంచి తప్పుకొని దూరంగా జరిగి కూర్చుంది "నేను వెడతా రవీ! చాలా సేపయింది," అంది.

"ఏం, అంత తొందరా!"

"..... ...."

"శోభా కోపమొచ్చిందా?"

"లేదు!" తలవంచుకునే సమాధానం చెప్పింది ఆమె వదనంలో అర్థంకాని భావాలెన్నో—

లేచి చెప్పులు తొడుకుంటూ "గుడ్ నైట్ రవీ" అంటూ ముందుకు పొగిపోయింది,

ఆశ్చర్యపోయాను! అకస్మాత్తుగా ఆమెలో కలిగిన పరివర్తనకు.

రెండు మూడు రోజుల తర్వాత గావన్నా!

రాజు వచ్చాడు బాదగ్గరికి, పాయంత్రం పిక్చర్ కెరెడిగా ఉండమని చెప్పి వెళ్ళిపోయాడు.

అన్నట్టుగానే పొయంత్రం అరింటికి రాజుతో బాటు పిక్చర్ వెళ్ళాను. మనస్సు అదోలాంటేకనిపించినిమా వెడితేఅక్కడ యిబా శాన్త కుదుట బడుతోందనే ఆశతో రాజుతో నినిమా వెళ్ళాను

షో మొదలయింది. హాలంతా చీకటిగాఉంది. అంతలోనే ఒక యువకుడు, యువతి వచ్చి మా కెదురుగుండాఉన్న వరసలో కూర్చున్నారు.

ఇంటర్ వెల్ అయింది. లైటు వెలిగాయి. అప్రయత్నంగా నా దృష్టి, ముందుసీట్లలో కూర్చున్న జంటమీద పడింది. తళ్ళిపడ్డాను! ఎవరోకాదు శోభ! ఆమె ప్రక్కనే ఆ రోజు కారులో తనవెంట తీసుకువెళ్ళినవ్యక్తి.

ఒక్కసారి హాల్లోని దీపాలన్నీ ఆరిపోయాయి. అంతా అంధకారం! నా అంతర్మనంలోకి మళ్లే. ఇక అక్కడ ఉండబుద్ధి కాలేదు. లేచి హాలుకుండి బయటకు వచ్చేశాను రిక్షామీదయింట్లో వచ్చి పడ్డా. తలగడలో ముఖం దూర్చి కూర్చుండిపోయాను,

హాలో అంతర్యుద్ధం చెలరేగింది హృదయంలో అలజడి ప్రారంభమైంది

మిటిదంకా! శోభ ఎవరు? ఆమె గురించి తనహృదయ మెందుకింతగా కలవరపడి పోతోంది.

శోభ అర్థంకాదు నాకు, అవును! స్త్రీహృదయం అర్థంకాదు యెవరికీ అన్నమాటల్లో వగ్గసత్యంఉంది

అందుకే రాజు ఆ రోజు అన్నాడు గావన్నా! శోభకునను దూరంగా ఉండమని. ఆ మాటల్లోని సత్యం ఈరోజు గ్రహించగలిగాను శోభ గురించి బజార్లో పరిక్షాబాడి వడిగినా తెలుస్తూంది. అసే మాటలు నా చెవుల్లో గిరగురుమటుతున్నాయి. రెండు చేతుల్లో చెవులు గట్టిగా మూసుకున్నాను.

పది దినములు పరే శోభకు దూరంగా ఉండాలి! ఇదే నా హృదయంలోని వ్యాయస్థానంలో అయిన తీర్పు.

* * *

నాలుగయిదు రోజులు గడిచిపోయాయి. నేను సాధ్యమయినంత వరకూ శోభతో తప్పుకుతిరిగాను. ఆమె చూడగానే తలవంచుకుని నా పని నేను చేసుకుపోతున్నాను.

ఒకరోజు సాయంత్రం రాజు నా గదికివచ్చాడు. 'హాల్లో! రవీ, ఎలాగున్నావు?"

"కులాసే! ఈ మధ్య నాలుగు రోజులు కనిపించలేదేం రాజూ?" అన్నాను తిరిగి.

"సెలవు పెట్టి ఊరు వెళ్ళాను. అ

(మిగతా 4వ పేజీలో)

"సమగ్ర ఆంధ్రసాహిత్యం": సమీక్ష (2)

—డాకర్ కేతవరపు రామకోటిశాస్త్రి

ప్రథమ సంపుటము చాళుక్య యుగము

ఇదిపైకి చూచుట కొకయుగముగా నున్నది. కాని లోపల జూచినచో నీ సంపుటము రెండు యుగములను గూర్చి చెప్పుచున్నది చాళుక్య యుగమునకంటె ముందర గల ఆంధ్ర భాషా సాహిత్యముల విచారణ ఆదిమ యుగమన్న పేరనున్నది, ఇది తొంబదియైదు పుటల మేర పర్యాప్తము, మిగిలిన నూట యేబదియేడు పుటల గ్రంథమును చాళుక్య యుగము, క్రీ. శ 624నుండి 1198 దాక చాళుక్య యుగమనబడుట వల్ల క్రీ. శ. 628లో ఆదిమ యుగమంతమగుచున్నట్లు నువము భావించు కొనవచ్చును. పైచాళుక్య యుగములోని చివరి శతాబ్దమును తెనుగు చోడుల పేర నొక ఉపయుగముగా భావించ వచ్చు ననుటయే గాని ఆంధ్రదానిని పరిగణించలేదు.

క్రీ. శ. 624 సంవత్సరము నుండి చాళుక్య యుగమన్నపుడు అప్పటినుండి రాజరాజ నరేంద్రుని వరకుగల శాసనాది వాఙ్మయ విషయమును గూడ నా యుగములోనిదే యగును. కాని ఆంధ్ర ఎందుకు చేసెనో తెలియదు కాని చాళుక్య యుగ సాహిత్యమును నన్నయగారి తోడనే మొదలు పెట్టెను, తత్పూర్వపు శాసన వాఙ్మయము నాదిమ యుగములోనే కలిపి చెప్పెను. రేనాటి చోడుల వరకుగల దానితో నాదిమ యుగమునంతను చేసి యుండినచో, గద్యపద్య మయములైన మొదటి చాళుక్య రాజుల శాసనములను పరిచయము చేసి వెంటనే నన్నయ గారి నందుకొనుటకు వీలయ్యెడిది. అపుడు నన్నయ గారి భారత రచనకున్న పూర్వరంగ మింకను స్పష్టముగా నుండి యుండెడిది.

ఆదిమ యుగమున ఆంధ్ర-తెలుగు-తెనుగు అను పదములప్రాచీనతమ అర్థములను సప్రమాణముగా చర్చించుటతో నీసంపుటము మొదలైనది. రేనాటి చోడుల చరిత్రయు కొంత వివులముగనే వ్రాయబడినది. బట్టి ప్రాబల్యమైన ఆంధ్రభాషా ఛందస్సుంబంధి విశేషములను కూడ తగినట్లు చెప్పి ఆంధ్ర మంచి కృషి చేసిన వాడన్న పేరు తెచ్చు కొనగలిగినాడు.

క్రీ. శ 285 నుండి 682 వరకు గల శాసనములలోని 93 తెలుగు పదాలను, ఒక నలుబది గాథా పద్యములలోని తెలుగు మాటలను ఎత్తి అకారాదిగా పటికలను సిద్ధము చేసి చూపుట యొక విశేషము ఆంధ్ర (ఆంధ్ర - ఆంధ్ర) శబ్దము మొదట జాతి వాచకముగను తరువాత దేశనామముగను, ఆపిమ్మట భాషా పరముగను కనిపించుచున్నది తెలుగు, తెనుగు పదములిట్లే ఒప్పుడొక్కొక్క యర్థమునుండినని భాషాపరముగా తెలుగు (తెలుంగం) మొదట కనిపించుచున్నది జాతి వాచకముగా గూడ తెలుగు (తెలింగం) అంతకు మునుపే విశదీపించుచున్నది. (తిలింగం) పురాణములయందు దేశ పరముగా నున్నది. ఇట్టి విషయములనొక్రాంతికి లాగి, 'తెనుగు, శబ్దమునకు ఆంధ్ర చెప్పిన వ్యుత్పత్తి యర్థము శ్రద్ధ కలిమినియాలోచింపదగియున్నది గోండులకు "కు" అన్నదొక వంశేషము కాదికి దక్షిణ పాంతమునకు తేన కు - తెనుగు; ఆ ప్రాంతమునన్న వారికి తెనుగులు; వారి భాషకు తెనుగు అని పేర్లేర్పడి యుండు నని యూహించుట సమంజసముగనే యున్నది. మొత్తము మీద ఆంధ్రులోని జాతి తెలుగులు-తెనుగులు ఒక జాతి వారే యైనను ముందు వారు తెలుగువారు, తెనుకవారు తెనుగువారు, ఈ యందరును, ఈ యందరి భాషయు నొకటిగా నైనందున ఆంధ్ర-తెలుగు-తెనుగు శబ్దము లన్ని యర్థములను పర్యాయ పదములవలె నైనవి ఈ విషయ నిరూపణమున ఆంధ్ర దేనిన కృషి లెస్సకృషి.

తెలుగు శబ్దమును పట్టుకొని దాని ప్రాచీనతనువివరించుటలో ఆంధ్రదర్శనే దొరగారి గ్రంథమును (శ్రీ) తేకుమళ్ల రామచంద్రదొరవుగారి వ్యాసము మముఖ్యాధారములుగా పెట్టుకొన్నారు. గోండు జాతివారి దైవతములలో "తెలింగం" అను పేరమన్న దైవమే తెలుగు జాతి మూల పురుషుడని అరుద "ఊ హించెను ఊ' హించుట బాగుగనే యున్నదాగాని రచ్చెలుగారును. రామచంద్రరావు గారును భిన్నముగా చెప్పిన ఒక విషయము నేక రీతిని చెప్పినట్లర్థము కనిపించుచున్నది. 21వ పుటలో తొలేషన గుర్తుతో మొదలైన చిన్న యతరములు వాక్య సముదాయ మైనచో కచ్చెలు దొరగారి ఆంగ్లమూలమునకనువాదము కావలయును కానిచో రామచంద్రరావు గారి భారతిలోని వాక్యము వందలిది కావలయును కాని చూడగా చూడగా అది రామచంద్రరావుగారివ్యాసభాగము యొక్క సంక్షిప్త రూపముగా తోచుచున్నది. మొదలా కొకేషనెందకు వాహరింప వంకల్పింప బడినదనగా గోండులు తెలుగు, శబ్దమునకు ఆంధ్ర చెప్పిన వ్యుత్పత్తి యర్థము ప్రశ్న కలిమినియాలోచింపదగియున్నది గోండులకు "కు" అన్నదొక వంశేషము కాదికి దక్షిణ పాంతమునకు తేన కు - తెనుగు; ఆ ప్రాంతమునన్న వారికి తెనుగులు; వారి భాషకు తెనుగు అని పేర్లేర్పడి యుండు నని యూహించుట సమంజసముగనే యున్నది. మొత్తము మీద ఆంధ్రులోని జాతి తెలుగులు-తెనుగులు ఒక జాతి వారే యైనను ముందు వారు తెలుగువారు, తెనుకవారు తెనుగువారు, ఈ యందరును, ఈ యందరి భాషయు నొకటిగా నైనందున ఆంధ్ర-తెలుగు-తెనుగు శబ్దము లన్ని యర్థములను పర్యాయ పదములవలె నైనవి ఈ విషయ నిరూపణమున ఆరుద్ర దినిన కృషి లెస్సకృషి.

తెలుగు శబ్దమును పట్టుకొని దాని ప్రాచీనతనువివరించుటలో ఆరుద్రదర్శనే దొరగారి గ్రంథమును (శ్రీ) తేకుమళ్ల రామచంద్రదొరవుగారి వ్యాసము మముఖ్యాధారములుగా పెట్టుకొన్నారు. గోండు జాతివారి దైవతములలో "తెలింగం" అను పేరమన్న దైవమే తెలుగు జాతి మూల పురుషుడని అరుద "ఊ హించెను ఊ' హించుట బాగుగనే యున్నదాగాని రచ్చెలుగారును. రామచంద్రరావు గారును భిన్నముగా చెప్పిన ఒక విషయము నేక రీతిని చెప్పినట్లర్థము కనిపించుచున్నది. 21వ పుటలో తొలేషన గుర్తుతో మొదలైన చిన్న యతరములు వాక్య సముదాయ మైనచో కచ్చెలు దొరగారి ఆంగ్లమూలమునకనువాదము కావలయును కానిచో రామచంద్రరావు గారి భారతిలోని వాక్యము వందలిది కావలయును కాని చూడగా చూడగా అది రామచంద్రరావుగారివ్యాసభాగము యొక్క సంక్షిప్త రూపముగా తోచుచున్నది. మొదలా కొకేషనెందకు వాహరింప వంకల్పింప బడినదనగా గోండులు తెలుగు, శబ్దమునకు ఆంధ్ర చెప్పిన వ్యుత్పత్తి యర్థము ప్రశ్న కలిమినియాలోచింపదగియున్నది గోండులకు "కు" అన్నదొక వంశేషము కాదికి దక్షిణ పాంతమునకు తేన కు - తెనుగు; ఆ ప్రాంతమునన్న వారికి తెనుగులు; వారి భాషకు తెనుగు అని పేర్లేర్పడి యుండు నని యూహించుట సమంజసముగనే యున్నది. మొత్తము మీద ఆంధ్రులోని జాతి తెలుగులు-తెనుగులు ఒక జాతి వారే యైనను ముందు వారు తెలుగువారు, తెనుకవారు తెనుగువారు, ఈ యందరును, ఈ యందరి భాషయు నొకటిగా నైనందున ఆంధ్ర-తెలుగు-తెనుగు శబ్దము లన్ని యర్థములను పర్యాయ పదములవలె నైనవి ఈ విషయ నిరూపణమున ఆరుద్ర దినిన కృషి లెస్సకృషి.

> "సమగ్ర ఆంధ్రసాహిత్యం" సంపుటములు
>
> రచన: ఆరుద్ర, ప్రచురణ; శేషాచలం అండ్ కంపెని, మద్రాసు, సికింద రాబాదు వెల: ఒకొక్క సంపుటం 6 రూపాయలు

తెలుగురు దైవములలో "తెలింగం" ఒకటి అని రచ్చెలు దొరగారి వలెనే రామచంద్రరావు గారును చెప్పినవారని చూపుటకు ఇంతు నా యెత్తి వ్రాయబడిన వాక్యములు యందా దైవతముల విషయ మసలు లేదు. పైగా 'తెలింగం' అనునదొక జాతి (తెగ) అన్నట్లున్నది. దీనిని ఆరుద్ర చూచుకొనలేదు. తెలింగం అనునది. గోండుల (కోదుల) జాతులలో నొకటనియె రామచంద్రరావు గారు వ్రాసినది అభ్యాసమున తెలింగము నొక దైవముగా నీయన చెప్పనే లేదు. రామచంద్రరావుగారు చూపిన నాల్గు జాతి వాచక శబ్దములను అని గోండుల దైవ నామములని చెప్పినది రచ్చెలు దొరగారు మాత్రమే "అట్టిచో" నలుగురు దేవతల విషయంలో ఇద్దరూ ఒక్కలాగే చెప్పారు (పుట 21) అని శ్రీ ఆరుద్ర వ్రాయుట పొరపాటు, ఒకొకేషను రామచంద్రరావుగారి వ్యాసభాగమునకు సంక్షేపరూపమైనప్పుడు వ్యాసమున లేని యర్థములు నందు చేర్చరాదు. పార్వతి తపస్సు సేసి 'లింగో' అను కుమారుని పొందిట్లు రామచంద్రరావు గారు వ్రాయలేదు పార్వతి తన యొడలుమట్టిని నలిచి దానితో నొకకుమారుని తయారు చేసెను. ఆ కుమారుని పేరు "లింగో" ఈతడు శివుని గూర్చి ఘోరమగు తపము" చేసెనని ఆయన వ్రాసెను వ్యాసమున స్వయముగా చూచుట నిదానించుటయున్నచో అటి పొరపాటు అగుకుండెడిది

లభించిన శాసనాధారములను బట్టి తరువాత, సినము ఆలు చెబ్రి. శిలాగీతి మధ్యాక్కర కందము చంపకోత్పలమాలలు వస్తువు, రగడ అను ఛందస్సుల రీతి విశేషములను ఆరుద్ర వివరించుట జాగున్నది. తరువాత ఆట వెలది శిలాగీతి. చంపక మాల- ఈ లక్షణ క్రీ. శ. 848 నాటికున్నవి సీసము క్రీ. శ 850లో కనిపించుచున్నది. 885 నాటికి మధ్యాక్కర 955 నాటికి కందము మత్తేభము తెనుగు ప్రవేశించినవి 1000 ప్రాంతము ఉత్పల మాల వచ్చినది చిట్టి చివరకు 1029లో కనిపించినది రగడ నన్నయ గారి కంటె పూర్వము తెనుగున స్థిరపడిన ఈ పదిఛందస్సుల గతి విశేషములను రచనా విశేషములను ఆరుద్ర సముచితముగా వివరించెను

"అనగనగా ఒక ఈగ ఇల్లలుకొచ్చింటూ తన పేరు మరచి పోయిందట-"అని ఆరుద్ర ఆదిమ యుగమున గూర్చి వ్రాయుటకు మొదలు పెట్టినారు తెలుగు వారికి, తెనెటీగకును గలసమాన ధర్మమును కొద్దిగా వివరించారు కూడ చమత్కార కారియైన ప్రారంభము ఆ ఆదిమ యుగమును ముగించుచు "ఇలు అలుకు కొన్నాక తన పేరు తెలుసుకోవాలని ఆ ఈగకు జ్ఞాపకం వచ్చింది తెలుసుకొన్నది ఇల్లలికాక-ఇకపండుగే (పుట 95) అని వ్రాయుటను కూడ గమనించినచో పట్టి చమత్కార దృష్టిగాక విశేషమైన అన్య దృష్టి మరియొకటేదో ఉండిఉండ వలయునని పించుచున్నది నున్న యాదినుపి తామవా ప్రపితామహులలో 'ముంచాలు' అనబడు వారున్నట్లు వినికిడి, వారిలో 'ఈతి' కాళ

(మిగతా 6వ పేజీలో)

కథానిక:

"అమాయకుడు"

—వేలూరి చంద్రశేఖర్

దొరకు గ్రామం. అందులో లెఖ్ఖకి కొన్ని కుటుంబాలువినిపిస్తున్నాయి. ఒకప్పుడు బాగా పేరుగాంచిన గ్రామం. ఆ గ్రామంలో పేరుగడించిన వ్యక్తి జానకిరామయ్య. ఆ గ్రామం లాగనే ఆయన జీవితం మెలికెలు తిరిగింది. బాగా కలిగినకుటుంబంలో పుట్టినా దానివల్ల కలిగిన పొడుగు చేతుల చొప్పున చూసి వదిపించనివారు అరుదు. ఎవరేమనుకొన్నా ఫరవాలేదు అనుకొనేవ్యక్తి వయస్సు ముదిరినవారికతమ మర్యాదస్తుడుగా కనిపిస్తాడు. ఏదైనా పట్టణానికి వెళ్ళి ఉద్యోగం చేయాలని ఎంతో పులాటపడ్డాడు. కాని జానకిరామయ్య అతని కోరికను తృణీకరించాడు తనను వదలివెళ్ళదంటాడు. తనంటే ఆయనకున్నప్రేమ వాత్సల్యాలను తృణీకరించి వెళ్ళటం తనకిష్టం లేదంటాడు శివరావు. ఇరుగు పొరుగువాళ్ళు కూలాలాంటి మాటలను భరించలేక భర్తను ఏదైనా పుద్యోగం సేసుకోంటూ స్వేచ్ఛగాజీవిద్దామంటుంది, భర్తను దైవంగా భావించే పార్వతి తనకు యిష్టమున్నా మామయ్యను నొప్పించటం తనకు ఇష్టంలేదంటాడు, అమాయకుడు శివరావు పొలంవ్యవహారాలు చూచుకొంటూ మామయ్యకు చేదోడుగా ఉంటానంటాడు. అటు పొరుగువారి ప్రశ్నలకు యిటు భర్త యొక్క అమాయకపు పనులు భారాలకు తట్టుకోలేక చేయగలిగే దేమీలేక విలపిస్తూ వుంటుంది అప్పుడప్పుడుపార్వతి.

ఒకరోజు పొలంనుంచి చీకటిపడ్డాక యింటికి వెళ్తున్నాడు శివరావు. ఎందుకనో అతనిచూపులు యిద్దరు పసిబాళ్ల మీద పడ్డాయి వాళ్ళు మాట్లాడుకొంటున్న మాటలు అప్రయత్నంగా అతని చెవులపడ్డాయి

"అం.....ఎంతైనా! తెప్పరా! ఆ చేతకాని అలుబ్బ పెట్టుకొని ఆ జానకిరామయ్యగారు పోలాన్ని ఎలా పైకి తెస్తారో తన మాట్ట కాదు పోసుకోలేదు కాబట్టే మామవలచన వేడువన్నాడు అలుడు. అపలే ఆ మనలాయనికి సరిగా గడవడంలా! దానితోడు....పాపం.....ఎలాబ్రతికిన మనిషిరా!"

శివరావుకి వుగ్రోషం పుట్టుకొచ్చింది తనిహ అపల్లెలో వుండరాదు, తనకాళ్ళ మీద తాను నిలబడినాడే అపలెకు తిరిగి రావాలి, అవును తను ఎందుకూపనికి రానివాడు, ముసైపళ్ళొచ్చిబతికిచ్చేట్లా వుంటున్నాడు ఎవరైనా అన్నారన్న ఎందుకనరు? ఒళ్ళంతా చెమట పట్టింది కళ్ళనుంచి నీళ్ళుకూడా కారుతున్నాయి విచారపూరిత వదనంతో యిలు చేరాడు శివరావు. జానకిరామయ్యకి జ్వరంవచ్చినట్లుంది నిద్రపోతున్నాడు వెళ్తూనే పార్వతిని గదిలో! పిలిచాడు శివరావు!

"పార్వతి! నేను రేపు పొద్దున్నే పట్టణం బయలుదేరుతున్నా! ప్రయాణానికి కావలసిన బట్టలు సిద్ధంచెయ్యి"

"ఎందుకండీ...."

"ఏమో....నేను సిగ్గులేనివాణి ... ఏమీ చెయ్యలేని వాణ్ణి ఏదైనా ఉద్యోగం చేసుకొని బ్రతకాలి. నువ్వే చెప్పు పార్వతి....నాకు ఉద్యోగం ఎవరిస్తారు....నేనేం చదువుకున్నానని? ఏం తెలియకుండా నన్ను యిష్టమొచ్చినట్లుంటారు. నేనవనుకున్నా"

"ఎవరన్నారండీ యివన్నీ...."

"ఎవరో?"

"ఏమండీ....నాలుగయిదు రోజులుండి వెళ్ళండి. వాన్న ఆరోగ్యం బాగాలేదు"

"మామయ్య ఆరోగ్యం బాగాలేదా! ఏం....?"

"చలిగాలికి జ్వరం చేసింది! కాస్త జ్వరంకూడా తగిలింది"

"పార్వతి! ఏమైనాసరే నేను వెళ్ళితీరాలి! రేపే వెళ్ళాలి! నువ్వు మామయ్యతో చెప్పి ఒప్పించాలి.... నేనీమాటలు భరించలేకుండా వున్నాను ....లేకపోతే యింతకన్నా మృత్యువే నయం"

"ఏమిటండీ ఆ మాటలు! అసేకమంది అసేక మంటారు....అన్నీ అలా పట్టుకూర్చుంటే ఎలా?"

"లాభంలేదు పార్వతి....నేను యీ పల్లెవదలి పట్టణం వెళ్ళాలి"

ఉదయం జానకిరామయ్య ఏదో ఆలోచనలో నతమతవుతూ కుర్చీలో కూర్చుని వున్నాడు. ఒక చేతినంచితో బయలుదేరాడు శివరావు జానకిరామయ్యకి అంతా అయోమయంగా వుంది పార్వతే సంభాషణ మొదలు పెట్టింది.

"నాన్నా....ఆయన పట్టణం వెళ్తున్నారు...."

"ఆహాం....ఎందుకూ?"

"ఏదైనా ఉద్యోగం చూసుకోవటానికి"

"ఏరా! శివా! వుద్యోగమా!...."

"అవును మామయ్యా...."

"నీకు వుద్యోగ మెందుకురా!"

"మామయ్యా...."

"ఏరా! ఇక్కడ నీకేంతక్కువయిందిరా! నామీదేమైనా కోపంవచ్చిందా?"

"అదికాదు మామయ్యా!"

"అదికాదు... యిది కాదు....ముందు లోపలికెళ్లు! వుద్యోగం చేస్తాట్ట! అక్కడికి నేనేదో చచ్చినట్లు"

"మామయ్యా...."

"లేకపోతే....నీకెన్నిసార్లు చెప్పాలి? నువ్వు నన్నునదలి వెళ్లానంటే మాట వింటేనే భరించలేను నువ్వు కదల్డానికి వీల్లేదు"

"లేదు మామయ్యా! వెళ్ళితీరాలి!"

"ఒరే శివా బాకళ్ళల్లోకి చూసి చెప్పరా! నన్నొదలి నువ్వాసట్టణంలో వుండగలవా! మీ యిద్దర్ని చూడేరా నేబతకున్నది, నా చివరిదశ మీ చేతుల మీద జరగాలనిరా బావాంఛ"

"మామయ్యా! అంత మాటనకు. ఒక్కసారి మాత్రం నన్ను వెళ్ళనియ్యి నేను బయట తిరగలేక పోతున్నాను నాకు ఉద్యోగం దొరగ్గానే మిమల్ని కూడా తీసుకు వెళ్తాను"

ఎక్కువ సంభాషణ జరగలేదు శివరావు వెళ్ళిపోయాడు, అతను వెళ్తున్నదేవే చూస్తూ కూర్చింది పోయింది పార్వతి. అతనికి తనిచ్చింది కాసు దాచుకొన్ని పందరూపాయల నోటు

అంతుతెగని ఆలోచనల్తో రైలెక్కాడు శివరావు కూర్చోవటంలోకి చూస్తున్నాడు తదేకంగా! మామయ్య నొదిలి వెళ్లటం బహుళ యిదే మొదటిసారి. అసలే ఆయన ఆరోగ్యం అంతమాత్రంగా వుంది. దానితోడు తన పవర్తన అప్రయత్నంగా తనకళ్లలో నీళ్ళు తిరిగాయి అవనివాళ్ళలా అనకపోతే తనిలా వెళ్లాల్సివచ్చేదికాదనుకున్నాడు. పట్టణంలో కాస్త ఎక్కడ దిగాలి? అక్కడ తనకి ఎవర

ఈవారం గ్రహబలం

5-9-1965 నుండి 11-9-1965 వరకు

రచన: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్ -20

మేషం

(అశ్విని, భరణి కృత్తిక 1)

మీకుటుంబానికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలలో మీ కుటుంబంలోని వ్యక్తుల మధ్య ఈ వారపు ప్రారంభంలో భేదాభిప్రాయాలు ఏర్పడి మీ మనస్సును కొంత కలతపరచటం జరగవచ్చు. కాని దానివల్ల మీకు కలిగే ప్రత్యేకమైన నష్టమేమి ఉండదని మీరు దృఢంగా విశ్వసించవచ్చును. వారమధ్య భాగం నుండి వాతావరణం మీకు మనుకూలంగానే ఉంటుందని చెప్పగలిగేవున్నది. ధనికులూ, సమాజంలో ఉన్నతస్థాయిని పొందించుకున్న వ్యక్తులూ ఈ వార మధ్యభాగంలో మీకు అపేక్షితాలు తొడ్పడగలవు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో అభివృద్ధి కరమైన మార్పులు చోటుపడగల సూచనలు గమనకుతున్నాయి. ఉద్యోగాలలో స్థిరత్వం ఏర్పడగల వీలున్నది. గతంలో కంటె ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి చాలా అభివృద్ధికరంగా ఉంటుంది కాని ఏదో రీతిగా అధికమైన మొత్తాలలో మీకు ధనవ్యయం చేయకతప్పదనిపిస్తున్నది. ఈ వారంలో కోర్టు విషయాలు స్వేచ్ఛలేవన్ మీకనుకూలమైన చేకూర్చగలుగుతాయి అన్నదానికి సాక్ష్యం లభించకపోవటమూ, తత్కారణంగా మీకు ఇబ్బందులు ఏర్పడగల అవకాశం ఉండదు. ఈ వారంలో మీ కుటుంబానికి సంబంధించిన కొన్ని ముఖ్యవిషయాలలో మీకు ఆశించిన ఫలితం లభించగలదు. సర్వతోముఖంగా మీ వారపు ద్వితీయార్థ భాగంలో కోర్టు విషయాలు స్వేచ్ఛలేవన్ మీకనుకూలంగా చేకూర్చగలుగుతాయి అన్నదానికి సాక్ష్యం లభించగలదు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో త్వరితమైన పురోగతిని సాధించటానికి ప్రయత్నించగలుగుతారు. ఈ వారంలో కోర్టు విషయాలూ, స్వేచ్ఛలేవన్ మీకు విజయాన్నే చేకూర్చగలుగుతాయి. వారాంతంలో తలపెట్టి తలంపుగా మీకు వ్యతిరేకమైన వాతావరణం ఏర్పడినా మీకు కలతచెందవలసిన అవసరంలేదు. మీ ఋణ ప్రేరణ మీ ధైర్యసాహసాలు వారమధ్యభాగం నుండి మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మీకు విజయాన్ని సాధించిపెట్టగలవు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

మీకు మీయింటివారితగినంత విశ్రాంతి లభించకపోవటమూ, వాతావరణమూ, లభించగలవు, కాని ఏవో యితర కారణాలుగా మీరు మనస్సులో అసంతృప్తి చెందుతూండటంవల్ల మీకు మీ కుటుంబవిషయాలలో తగినంతశ్రద్ధ వహించలేకపోవటమూ, తత్కారణ యితరులతో కూడా కొంత నిరసన భావనను కలుగజేయడము జరుగవచ్చును మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యాలలో లోపం కలుగకుండా జాగ్రత్తపడటం ఎంతయినా అవసరమే అవుతుంది. మీ ఆర్థిక పరిస్థితి మీకీవారంలో సమాధానం సంతృప్తికరమైయుండకపోవచ్చును మీరదివరలో యితరులవద్దనుండి తీసుకున్న బాకీలు వారంలో తీర్చలేకపోవటమూ తత్కారణంగా మీకు యితరులనుండి నిందలూ పొందటమూ జరుగవచ్చును. పొద్దుమైనంతవరకూ ముఖ్యమైన పనులలోపల మీ శక్తిని వ్యయపరచకుండా జాగ్రత్త పడండి. అలాగే మీకు ఆత్మకంగా సంతృప్తికరమైన లాభాన్ని కలుగజేయలేనివనిని మీకు చేపట్టవద్దు. కోర్టు విషయాలూ స్వేచ్ఛలేవన్ మీకీవారంలో విజయాన్ని కలుగజేయలేకపోవచ్చును. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో కొన్ని చిక్కు పరిస్థితులు ఏర్పడి మీమనస్సుకు కాస్తాలిగా మైన అశాంతి కలిగించవచ్చును. ఏది ఏలా జరిగినా మీకేవిషయంలో పరాజితులు కావలసినంతవరకు జరగకుండా తీసుకోవటం తప్పకపోవచ్చును. కాని దాని వెంటనే మీరు తిరిగి యిచ్చివేయ గలుగుతారు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు యథాతథిని పురోగమిస్తూ వేంటాయి కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ స్వేచ్ఛలేవన్ లోనూ మీరుఆశించినంతటి విజయం లభించకపోవచ్చు వారం మధ్యంలో మీకు మీ బంధువులతో గాని. మీ కుటుంబంమీద వ్యక్తులతోగానీ కొన్ని ముఖ్య విషయాలపై తగవులాటకు దిగవలసినఅవసరం కలుగవచ్చును. కాని దానివల్ల కలిగే పరిణామాలు మీకు అనుకూలమైనవిగా నేకంటాయి వారాంతంలో మీరే ప్రవేశాలికి వా వివాహం యాత్రగా వెళ్ళగలవీలున్నది

కర్కాటకం

(పునర్వసు4 పుష్యమి ఆశ్లేష)

ఆర్థిక విషయాలలో ఈ వారం మీకు సామాన్యమైనవత్తిడి మాత్రమేఅందుతుంది కాని గలుగుతుంది ఏదోరీతిగా ఎప్పటికప్పుడు కొద్దిగానోగొప్పగానో డబ్బు మీ చేతికి అందుతూనే ఉంటుంది కాని దానికి తగిన తత్ఫలితం ముందుగానే కర్చయ మై పడటంవలన మీరివారంలో కలువ చేసుకోగలగేదేమీ ఉండకపోవచ్చును. మీ వృత్తి వ్యాపారాలు స్వేచ్ఛలేవన్ ఈ వారంలో మీకు ఏ కొలువునూ లాభాన్ని సాధించి పెట్టగలవు కాని కొంత వ్యవహారాలు మీ రాశిలోనుండటం విజయాన్ని మీకు కూర్చులేకపోవచ్చును. గతంలో మీకు కలుగుతున్న ఆటంకాలను మీరివారంలో ఏ కొంత భాగమయినా తొలగించి వేయగలుగుతారు. లగ్నాధిపతి మీలో మీకు విజయోత్సాహాన్ని పొందటమూ జరుగవచ్చు కాని మీవద్ద ఈయగా మాటాడుతూ మీ పెనుక మీ పైన కొందాలు చెప్పే కారి విషయంలో మాత్రం మీకుపనికి వ్యవహరించటం అవసరం కుటుంబ ఆరోగ్య విషయంలో మీరు మీకు ముందు జాగ్రత్తలు తీసుకోవలసి యేయుంటుంది ఈ వారంలో మీ నిస్సహాయులైన బంధుమిత్రులు మిగ్గనాలికి విచ్చయిటము వారని మీరు తగురీతిని ఆదరించడం జరగగలదు

వృశ్చికం

(విశాఖ 1, అనురాధ జ్యేష్ఠ)

ఈవారపు ప్రథమార్థ భాగం మీకుసంబంధించిన ఏ విషయాలలోనూ మీకు విజయాన్ని చేకూర్చకపోవచ్చును. మొదటి రెండురోజులలో మీరు కొంత ఆర్థికయిబ్బందికూడా గురికావలసి యుండవచ్చు కాని వాటిగురించి మీరేమీ చింతించవలసిన అవసరంలేదు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో మీరు పొందుకుంటున్న అభివృద్ధికరమైన మార్పులు కొంచెం కలుగకపోయినా మీకు విజయ

వారంలో మీకు మనశ్శాంతి లియగలదిగానే ఉంటుంది

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర)

మీ మిత్రులు మిమ్మల్నివ్రతితణము అంటి పెట్టుకొని ఉంటూ మీకన్ని విషయాలలోనూ తగిన చేయూతనిస్తూంటారు ప్రోత్సహిస్తున్న కారణంగా ఈవారంలో మీ మనస్సుకు అనందోత్సహాలు లభించగలుగుతాయి అప్పుడప్పుడు మీకుటుంబ మందలి వ్యక్తులమధ్య ఏదోవిషయాలపై వాదోపవాదాలు తటస్థించగా తప్పక పోయినా వాటి వల్ల మీకు కలిగేనష్టం ఏమీ ఉండదు ఈ వారపుఉత్తరార్థంలో మీ ఆర్థిక పరిస్థితి కొంతదిగాకుంటువడడం చేత మీ మనస్సుకు కొంతదిగా ఆందోళనకలుగగలదిలున్నది కాని వార మధ్య భాగంలో మీ చిక్కులన్నీతీరి మీరు మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో త్వరితమైన పురోగతిని సాధించటానికి ప్రయత్నించగలుగుతారు ఈ వారంలో కోర్టువిషయాలూ, స్వేచ్ఛలేవన్ మీకు విజయాన్నే చేకూర్చ గలుగుతాయి వారాంతంలో తలపెట్టి తలంపుగా మీకు వ్యతిరేకమైన వాతావరణం ఏర్పడినా మీరు కలతచెందవలసిన అవసరంలేదు మీ ఋణ ప్రేరణ మీ ధైర్యసాహసాలు వారమధ్యభాగం నుండి మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మీకు విజయాన్ని సాధించిపెట్టగలవు మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

మీకు మీయింటివారితగినంత విశ్రాంతి లభించకపోవటమూ, వాతావరణమూ, లభించగలవు, కాని ఏవో యితర కారణాలుగా మీరు మనస్సులో అసంతృప్తి చెందుతూండటంవల్ల మీకు మీ కుటుంబవిషయాలలో తగినంతశ్రద్ధ వహించలేకపోవటమూ, తత్కారణ యితరులతో కూడా కొంత నిరసన భావనను కలుగజేయడము జరుగవచ్చును మీ కుటుంబ మందలివ్యక్తుల ఆరోగ్యాలలో లోపం కలుగకుండా జాగ్రత్తపడటం ఎంతయినా అవసరమే అవుతుంది. మీ ఆర్థిక పరిస్థితి మీకీవారంలో సమాధానం సంతృప్తికరమయినదిగా కలుగకపోవచ్చును మీరదివరలో యితరులవద్దనుండి తీసుకున్న బాకీలు వారంలో తీర్చలేకపోవటమూ తత్కారణంగా మీకు యితరులనుండి నిందలూ పొందటమూ జరుగవచ్చును. పొద్దుమైనంతవరకూ ముఖ్యమైన పనులలోపల మీ శక్తిని వ్యయపరచకుండా జాగ్రత్త పడండి. అలాగే మీకు ఆత్మకంగా సంతృప్తికరమైన లాభాన్ని కలుగజేయలేనివనిని మీకు చేపట్టవద్దు. కోర్టు విషయాలూ స్వేచ్ఛలేవన్ మీకీవారంలో విజయాన్ని కలుగజేయలేకపోవచ్చును. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో కొన్ని చిక్కు పరిస్థితులు ఏర్పడి మీమనస్సుకు కాస్తాలిగా మైన అశాంతి కలిగించవచ్చును. ఏది ఏలా జరిగినా మీకేవిషయంలో పరాజితులు కావలసినవిధంగా అవసరంఉండదు. అన్ని విషయాలలో మీకు అనుకూలంగా మెలగడం మాత్రమే చేయతగ్గింది.

తుల

(చిత్త 3, 4, స్వాతి విశాఖ 1, 2, 3)

మీరీవారంలో మీ వ్యాపార రీత్యాగాని స్వేచ్ఛలేవన్ ద్వారాగాని మంచి లాభాలు సంపాదించగలవీలుండుటకూ తమ్మాలకంగా మీవిషయిక గతంలోకంటె ఎంతో మెరుగు కావటమూ జరుగగలదు ఉత్తర దిశనుండిగాని వాయు వ్య దిశ నుండి గాని మీకివారాంతంలో శుభ వార్త లేవైనా అందగల సూచనలుకనబడుతున్నాయి. మీరు తలపెట్టిన కార్యకలాపాలలో ఈ వారపుమొదటి రెండు రోజులలోనూ మీరు ఆశించినదాని కంటె ఎక్కువగానే మీకు విజయం లభించగల వీలున్నది కాని విపరీత దివాలు అంత ఎక్కువ పోరాట్యాహకరంగా ఉండక పోవచ్చును విశ్రాంతి లేకుండా పని చేయడంగాని నిష్ప్రయోజనమైనప్రయాణాలు చేయటంగాని ఈ వారపు ద్వితీయార్థ భాగంలో మాచిందు పడుతున్నాయి మీవృత్తి ఉద్యోగాలకుసంబంధించిన విషయాలలో కొన్ని చికాకు పరిస్థితులు ఏర్పడినప్పటికి మీరు నిరాశ నిస్పృహలకు మీమనస్సులో కాలియవలసిన అవసరంలేదు పరిస్థితులన్నీ కాలక్రమేణ అవే చక్కబడగలవు మీ కుటుంబ వాతావరణ మీకీవారంలో ఎంతో సౌఖ్యాన్ని అనందోత్సవాలను అందియగలదిగా ఉండనున్నవారంఅంతంలో మీ యింటికి ముఖ్య బంధువులు విచ్చేయడం వారని మీరు తగురీతిని ఆదరించడం జరగగలదు

వృశ్చికం

(విశాఖ 1, అనురాధ జ్యేష్ఠ)

ఈవారపు ప్రథమార్థ భాగం మీకుసంబంధించిన ఏ విషయాలలోనూ మీకు విజయాన్ని చేకూర్చకపోవచ్చును. మొదటి రెండురోజులలో మీరు కొంత ఆర్థిక యిబ్బందికికూడా గురికావలసి యుండవచ్చు కాని వాటిగురించి మీరేమీ చింతించవలసిన అవసరంలేదు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో మీరు పొందకుంటున్న అభివృద్ధికరమైన మార్పులు కొంచెం కలుగకపోయినా మీకు విజయ

నన్ను క్షమించవూ

(శివ పేజీ తరువాయి)

పుట్టు అడగడం మరచిపోయాను వూ కోభా మాటాడు కోటం లేదగా!" అన్నాడు విగకెట్టు వెలిగిస్తూ

"అవును! మాట్లాడుకోవటం లేదు."

"అరెరె! ఎందుకు! ఏ మైంది! మీ యిద్దరి మధ్యా ఏమైనా మనస్పర్థలు వచ్చాయా?"

"అబ్బే! అలాంటిదేమీ జరగలేదు"

"మరి కారణం?"

"కారణం ఇది అని చెప్పలేను."

ఇది మరి బాగుంది"

"ఈ విషయం నీకెవరు చెప్పారు రాజూ?"

"ఆఫీసులో అమ కుంటుంటే విన్నాను"

ఆశ్చర్యమేసింది వాకు; వ్యవహారం ఇంత వరకూ వచ్చిందన్న మాట!

ఆ మరునటి రోజే అనుకొని విషయం ఒకటి జరిగింది రాజుకు రాజమండ్రి ట్రాన్స్‌ఫరయింది.

ఫ్లాటుఫారం మీదా రైలు కదలబోతుంటే "రవీ జీవితంలో నేనొక పెద్ద తప్పు చేశాను. అందుకు నన్నూ శోభా నన్ను క్షమించాలి!" అన్నాడు.

ఏదో అందామనుకునే వరికి రాజు ఉన్న కంపార్టుమెంటు నన్ను దాటివెళ్ళిపోయింది

ప్లేటఫారం నుండి రూముకొస్తూంటే దారిలో శోభ కనిపించింది

"రవీ! నీతో ఒక విషయం మాట్లాడాలి!" అంది ఆ మాటల్లో ఏదో తెలుకు ఏదో భయం.

"క్షమించాలి! ఒక పని ఉంది" అంటూ ముందుకు అడుగు వేశాను.

"రవీ! ప్లీజ్ ఒక్కసారి! ఇంకెప్పుడూ నిన్ను ఏమీ అడగను!" దీనంగా ప్రతిమాలింది

"ఏమిటది?" కోపంగా అన్నాను.

"వదండి! అలా టాంక్‌బండ్ మీది కెళ్ళి కూర్చుందాం!"

శోభను అనుసరించాను.

ఇద్దరం వెళ్ళి సిమెంటు బెంచి మీద కూర్చున్నాం

లైట్లు వెలిగాయి మమ్మల్ని ఆహ్వానిస్తున్నట్టు

"నువు వాతో ఎంతకమ టాడడం లేదు రవీ" ఆమె మాటల్లో ఏదో బాధ

"అది అప్రస్తుతం!" కోపంతో అన్నాను.

"మీరిద్దరు నన్ను అపార్థంచేసుకుంటున్నారు."

"ఎందుకలా అమాయకురాలిలా నటిస్తావ్!"

"ఇది నటనకాదు రవీ ఇది నిజం!"

అయితే వాడెవడూ? నీతో నీనిమాలకు, మీ కార్లకు తిరుగుతాడే!"

"రవీ! దయచేసి అయన్నలా అనకు ఆయనవాకు అన్నయ్యలాంటివారు" అంది గద్గదగళంతో.

"ఒక్కసారి శోభ వదనంలో తీ చూశాను లైటు వెలుతురులో ముత్యాల్లా మెరుస్తున్నాయి ఆమె చెక్కిళ్ళమీది జలబిందువులు.

వామనన్ను చిరుకుమన్నది.

మాకుటుంబంచిన్నది. వాకు అమ్మా అన్నయ్య ఇద్దరు చెల్లెండ్రు. ఒక తమ్ముడూ ఉన్నారు. మా నాన్న చిన్నప్పుడెపోయాడు మా నన్నగారు మిగిల్చిన ఆస్తితో అమ్మ అన్నయ్యను మెట్రిక్ వరకు చదివించింది కాని అన్నయ్య మెట్రిక్ తప్పాడు మళ్ళీ పరీక్ష కట్టేశక్తిమాకు లేకపోయింది ఆ తరువాత అన్నయ్య యింటిదగ్గరే ఉండిపోయాడు, ఉద్యోగంగురించి వాకా రాలాడగా ప్రయత్నచేశాడు. కాని ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి ఇంట్లో గడవడం మరీ కష్టమైపోయింది

అన్నయ్య ఇక చూడలేక ఒకరోజు రాత్రి ఎవరికీ చెప్పకుండా మిలిటరీలో వెళ్ళిపోయాడు ఉద్యోగంలో చేరాడు

నెల నెలకు డబ్బు పంపిస్తూండేవాడు. ఇంట్లో కుటుంబమంతకూడా మాకు ఆపరగాడుండేవి అన్నయ్య కోరకప్రకారం నేను స్కూలుపైనలు పాసయ్యాను. పైచదువులు చదవాలంటే డబ్బు సరిపోదు అందుకని చదువు మానుకున్నాను వా స్నేహితురాలు సలహాప్రకారం టైపు నేర్చుకొని పాసయ్యాను.

అయిదు సంవత్సరాల తర్వాత అన్నయ్య వచ్చాడు అంతకులో అనందం అంతలోనే హృదయాన్ని పిండివేసినంత ఆవేదన! అన్నయ్యనుచూడగానే వా వెనాలు వణికాయి ఏదోఅనబోయాను మాట పెకలలేదు గట్టిగా అరుద్దామనుకున్నా అదికూడా సాధ్యంకాలేదు ఏడుస్తూనే అ.....న్న... య్యా!" అన్నాను రెండు చేతుల్తో ముఖాన్ని కప్పుకుంటూ

వాన్నేపట్టుకోలేకుండుకొని "ఏమిటమ్మయ్యా యిది!" అన్నాను కంపించే కంఠంతో

అన్నయ్య నవ్వాడు అది జీవంలేని నవ్వు జీవనశాన నవ్విన నవ్వు. "ఏం లేదు చెల్లాయ్! యుద్ధంలో కాలు పోయింది!" దీంగురుమోయిన కంఠంతో అన్నాడు కళ్ళల్లోనుండి రెండు కన్నీటిబొట్లు చేలమీద రాలాయి

ఆ తరువాత మా జీవితాల్లో అంధకారం ఆవరించింది. ఆ అంధకారంలో పడి కొట్టుకుపోతున్నా వాళ్ళకు చేయూత నెలగురెళనగా కనిపించింది వాకు

ఉద్యోగంగురించి ప్రయత్నించాను. కొన్ని రోజులకే పైపిస్తుగా ఉద్యోగం వచ్చింది చీకటి బాటలో వయనిస్తూన్న మా జీవితాలకు వెలుగు ప్రసరించింది.

అమ్మ అన్నయ్య ఇద్దరు చెల్లెల్లూ ఒక తమ్ముడూ వీళ్ళందరికీ నేనే ఆధారం. నన్ను ఇక్కడికి ప్రూఫ్‌రీడర్ చేశారు నాజీతం సరిపోదనే ఉద్దేశంతో సాయంత్రం ఆఫీసయ్యాక నాలుగయిదు ట్యూషన్లు చెప్పుకుంటాను.

ఆ రోజు నన్ను కాదులో ఏ సుకు వెళ్ళిన అతడి యింట్లోకూడా ఇద్దరు పిల్లలకు ట్యూషన్ చెబుతాను. ఆయన వాకు అన్నయ్యలాంటివారు ఇ దీ నా జీవితగాథ" అంటూ ముగించింది శోభ.

అయితే నాకు నీగురించిఅలా ఎందుకు చెప్పాడు?" అన్నాను.

"ఎందుకుకూడా ఒక కారణంఉంది అయన నన్నుతోడాడు నేను తిరస్కరించాను. నాపై కనిపెట్టి మీకు అలా చెప్పాడు అదంతా పిట్టి కథల్సిన."

అప్పుడర్థంఅయింది రాజుకివి తప్పే మిటో

"శోభా! నన్ను క్షమించవూ! నీ మనస్సును బాధ పెట్టాను నిన్ను నా జీవనభాగస్వామినిగా ఒప్పుకోవటానికి అనుమతియివ్వు నీవుతప్ప లేనిదే నా జీవితానికి శోభ లేదు!" అంటూశోభను వాచేతుల్లోకి తీసుకోబోయాను

"ఊహూ! ఆక్కడికాదు ఇటొస్తా! చలిపిగాలఅంటూ లేచింది శోభ

నా ప్రవర్తనకు నేను సిగ్గు పడడం అంతుంటా తెల్సిలుకూడా నన్నిలుకుడి.

(శివ పేజీ తరువాయి)

మాకుపన్" అని దిద్దుకొనవచ్చును. ఈ దిద్దుబాటువలెవరును మనుభులు కానట్లె అరుదు) వ్యాఖ్యానమువకును మనుభులు కారు కాకేమి? అసలట్లు చెప్పకూడదు. నన్నయగారు మూలమువ లేకుండ వాస్తవ పట్టులోకి రెండు మూడు అయన మాత్రులు - జాతీయములు మొదలైన పాటని కొన్నింటి నుదాహరించి నన్నయగారి వీరము మొదలైన పద్యములను రచించుటలోని వియనుములను వివరించి-ఈ అది కవిగూర్చి ప్రాయుట వా తుదముగింపెను.

తరువాతి కవి పావులూరి మల్లన ఈ కవియే కాంము వాడైనదియు అరుదు) ప్రాయలేదు. మల్లన గ్రంథము "పాండవ గ్రహణ గణిత"ముపకమవాదమన్న పుడు దాని స్వరూపమును కొద్దిగా సైపను తెలియజెప్పవలయును. ఇంతకు మల్లన గణితమున కదియే పేరా? మరొక పేరున్నదా? మూలమున మన్న దంతయు తెలుగు చేయబడిన పేరా? మల్లన గణితములో ప్రకటితమైనదెంత? కాన్నన్నదెంత? ఈ మొదలైన ప్రశ్నలకు సమాధానములు ప్రాసినగాని మల్లన గణితమును గూర్చిన క్షూలపరిచయము పూర్తిగాదు. ఈ మాత్రపు పాఠమిక పరిచయమైనను చేయకుండ, మల్లన పీపాటి శైవుడైనది, ఆయన తన గ్రంథమున తన శివముపెటు ప్రవేశ పెట్టినది, లెక్కల వెంత బాగా అనువదించినది ఆ గ్రంథము వలన తెలియవచ్చు. పాఠకులకయము లెట్టివైనది మొదలైనవి యదాహరణములతో చూపి మల్లన విషయము వారుద్ర ముగించెను. చెప్పబడిన విషయములు నిర్దుష్టములే. అందుకు తగినట్లు పూర్వ పీఠిక కొంత యున్నచో మల్లన విషయముగ్రంథమొయ్యెడి. సాహిత్య చరిత్రమున తెలిసినంతవలకు అయా కవుల కాలమును చూపుచుండవలయును తెలిసినచో వాయా గ్రంథముల రచనా కాలమును కూడ చెప్పవలయును ఇవి సాహిత్య చరిత్రకారుని ప్రథమ కర్తవ్యము లోనివి.

నన్నెచోడుని కాల నిర్ణయ విషయమున గల భిన్న మతములను మాచించుచు కాలగడలోనికి దిగకుండ ప్రస్తుతానికి, అరుదు) కేవల సాహిత్య విషయములను విశదము చేసిన ఇందులో కూడ "వస్తు కవిత"న గూర్చి నలుగురయతి పాయములను మాచించుటతోనే అ.ద పరిధిలోనె ము. "వస్తు కవిత అ లేదు చంపూ కావ్యం కావచు నేమో" (పుట 160) అన శాస్త్ర మొకటియున్నను అది అంత పరిగణింపదగినదికాదు. నన్నెచోడుని "కుమారసంభవ" తరువాత కాలాన్ని కరించినదియు చూపి కవికా విశేషములను అవగాహనమునంతలో విపులముగనే విచారించుట జరిగినది. కుమార సంభవ కథను గురించి కాళిదాసుని పురాణములను పటించుకొనుకు డి నన్నెచోడుని కవితా శక్తి నిదర్శనము లు గా ప్రతిభా శాసనములో పార్వతీ పరమేశ్వరుల క్రీడా ఘట్టము నుండి రెండు పద్యములు. చతుర్థ పంచదశాశ్వాసములందున్న మన్మథ సంహార కథా మట్టము నుండి పదు వారు గద్యపద ములు కొదిపాటి వివరణములతో ఉదాహరింపబడినవి ప్రకృతి వర్ణనలో మరింత నైపుణ్యమని పేర్కొన్నారు. ఈ వర్ణనలలోని మధ్యగీతి పద్యములో రెండు పద్యములు ప్రహసంపబడినవి రెండవ పద్యమునకు మూలభూతమని దగిన తమిళ పద్యమును అరుదు) గుర్తించి పేర్కొనుట పరమానందము పేర్కొనదగిన విషయము తమిళ కర్ణాటక భాషా సాహిత్యములనట్లధ్యయనము చేయు ఆంధ్ర సాహిత్యకు లభినందింపదగినవారు కుమారసంభవము తరువాతి యాశ్వాసములనంగతిని వదలి ఇంతటితో అరుదు) నన్నెచోడుని గూర్చి ప్రాయుటను సమాప్తము చేసెను

వేములవాడ భీమ కవి విషయము ముప్పది యొక్క పుటల మేరయున్నది ఇందులో ఎక్కువ భాగము వాని దశ శాలములకు సంబంధించిన విషయ వివరణము ఇంతకు మునుపటివారు చెప్పిన విషయ జాల మంతయు నొకచోటికి చేర్చబడినదనవచ్చును భీమ కవిని ఏ ఏ కవులు ఏ ఏ రీతిని స్తుతించినారో మాచి చూపుటకు యొక పట్టిక తయారు చేయబడినది భీమకవి కవిశాక్తి తెలియుటకు చాటు పద్యములు మంజరి నుండి పదుపాళ్లు పద్యము లెత్తి చూపబడినవి భీమకవి చాటువులను బట్టి తెలియవచ్చు చారిత్రక శాంశములను పూర్వము వారి వలెనే ప్రకటించి ఇచ్చారుద్ర కొంత పరిస్థితి గమనించి ఇచ్చారుద్ర కొంత పరిస్థితి మార్గమును చూపెను వేములవాడ వాని పాలనమను కీరు పించుటకు నన్నెచోడుడు యథా వాక్కులు అన్నమయ్య ఉపయోగించిన "మురంగ" శబ్దము వాడియోగించవచ్చును పలువా కాలముపాడే ఆ శబ్దమునుపయోగించవలెనని కేదు కవిత ప్రాతవడ్డ మాటలనువయోగించుటను బట్టి కవుల ప్రాచీనత మాహించు ప్రయత్నము పద్ధతిలోనూ భీమ కవి కవిజనా ప్రశయకర శాదమట కొక యుక్తిని అరుదు చూపించెను అనందరంగ రాట్చందమున సుదాహరించి పడిన "ప్రాణాంతరము నకల భావములు" అను కంద పద్యములోని దగు) రెండవ పాదమున గల యతి విలక్షణ మెవరోయు దానిని గూర్చి ప్రాచీన లాక్షణికులు లేమియు చెప్పలేదనియు, "భీమ కవి నిజంగా లాక్షణికుడైతే కవి జనా ప్రశయం ప్రాపై ఈ యతిని చెప్పాడా?" అనియు యుక్తిని ప్రతిపాదించెను మరియు నిరశము యతి తమిళములో మన్నదనియు "తగరం-పగరం" అని వారు వాడుకగా చెప్పుకొందురనియు చూపెను తమిళము సంగతి అటుంచిచో-"శాంము" అను తద్భవపద మొకటి యున్నది అది ప్రాచీన శబ్ద భవమనట కవిశాక్తము కవిసిం చదు ప్రాసమునకు ప్రాశ్యతము "ప్రాణ" కవిశ ప్రాశ్యతశాసమని కూడ అనుట శాస్త్రక్రమము లేదు ప్రాసన శబ్దము ప్రాసమము-ప్రాసనము అనియు వివక్షకుట గలదు ఆ రెండు రూపముల మండి "శాసము" పర్యుడుటకు వీలున్నది అనుచో "ప్రాణాంతరము" అని శాశ ప్రాణాంతరమని గాని ప్రాణాంతర మనిగానియై యుండును అవుడు "శకల శాసములు" అను దానిలోని దశాక్షరముతో యతి విలక్షణము కలిగినదు సలక్షణమే యగును పశాక తశాక్షరములకు యతియే లేనప్పుడు కవిజనాశ్రయమును భీమ కవి ప్రాసినప్పటికిని చెప్పుడు చెప్పకున్నారేడు అదియును గాక "ప్రాణాంతరము సకలశాసములు" అన్నప్పుడు పశాక్షరముతో యతి వదించేలా శాసిన వలయును? పశాక్షరముతో వదినదనవచ్చు నకదా! అన్నప్పుడు "తగరం-పగరం" పదక్షర్తి కర్థమే యుండదు కదా! ఇంతకును పలితార్థమిది అది పెద్ద విలక్షణ పద్యమువాదు కవిజనాశ్రయమును భీమ కవి ప్రాయలేనమటుశాశ్రయము పాదము కాదు అదియట్లుండె భీమ కవి కృతులని చెప్పబడు 1 రామ పాండవ వీయము 2 వసుచరిత్ర పురాణము 3 శతకము 4 రామాయణము 5 మనుతి శతకము 6 కవిజనాశ్రయము 7 కన్నడ బవ పురాణము-కన్నడ గ్రంథము-లో నృసింహ పురాణము. కవిజనాశ్రయ ములు పేర్కొనబడిన వచ్చినవిగాని మిగిలిన వానిశామాత్రమును లేదు మనుతి శతకము బద్దెనగాని మరొకడు గాని ప్రాసినాడనుకొన్నను కవిజనాశ్రయము రేచన కృతమను కొన్నను మిగిలిన గ్రంథముల నామోచ్చారణముకూడ లేయకుండ భీమ కవినిగూర్చి అరుదు) ప్రాయుట ఆశ్చర్యముగా నున్నది

కవి జనాశ్రయకర్త మల్లియ రేచన అనియు తెనుడనియు వివరించి తద్గ్రంథమున గల ఛందో విశేషాల వొకటి రెండు చూపి వాని పాండిత్య రూపు రేఖలను సూచించి ఈ రేచనను గురించిన అధ్యాయము ముగింపు తెయబడినది

వాని జీవిత విశేషములను పేర్కొనుచు మల్లికార్జున పండితారాధ్యుడు వారిని అరుదు) చక్కగా వర్ణితయము చేసినారు శివాత్మ సారము శతకమనుకూడా అన్నచర్చను కొంత పొడుగించి చివరకది "పండితయ్య గారి వివిధ రచనల సముచ్చయ" మని తేలి చెప్పినది వివరింపదగినది కాదు అదిది అని ప్రాయమే ఉచితమనుటలో వల పెక్కువ శివతత్వ పారముల వి నకులాలు శివ పదీ ఎన్ని పద్యములకు యోగింపబడినదో సూచించు పటికి యొకటి పుట్టినది. చరిత్ర మంతటి అలియచ్చు 44 రచనలు పటికి యొకటి పుట్టినది ప్రకటనతో కూడిన "శివతత్వ సారం అనాటి పండితారాధ్యుల్లో అతనాది పార్టి (కవిశిఖామణి పండితారాధ్యుడు) లాంటిది" (పుట 244) అని చెప్పుటలో ఎంత చమత్కారమున్నదో అతకు మించిన సత్యమున్నది. సంతయ్య రచన లోని సాలగులను కూడ అరుదు) ఎత్తి చూపినారు పండితారాధ్యుని పేర్కొని వారు చదువు విశేషాలను గూడ చూపి వారు చిట్టచివరకు పండితారాధ్యుని గూర్చి "పరోపకార కవులకు అరుదు" (పుట 261) అని అరుదు) చెప్పినది అక్షరసహస్రము నీమంటులు కక్కునది పండితుని విచిత్రవేదమల పట్టిక వొకటి వారికి సిద్ధముగలదు అందుకొన్నంతటి అనుభవ కూడ ఎసిన జాదు కర్త కవిమి అభినందించదగినది కవిముకు పండితారాధ్యుడు చాలా యుగ కాలములోనే జీవించినాడు. శోక కాలముకాదు

చాళుక్య యుగము

—తటవర్తి గోపాలకృష్ణ

జీతాలు-జీవితాలు

"స్వేచ్ఛ మండీ! రేపు జీతాలుయిచ్చేరోజున కుటాము. చాలాకాలంగా మీకు మాట తప్పుతున్నారు. ఈ సారి మాట తప్పకుండా లెవారన్ చీర తేవాలి" ముఖ్యమంత్రి భర్తతోఅంది తమలపాకులు యీ నెల ఓమ్తూ. గోపాలం భార్య యిచ్చిన తాంబూలం నవ్వుతూ పేపరు చదువుతున్నాడు. భార్య తిరిగి వెట్టించి అడిగేవరికి సమాధానంగా ఒక చిరునవ్వు నవ్వినాడు అమెకు జాగ్రానమనేది ప్రతి నెలలో జరుగుతునేవుంది కాని లెవారమ చీర లేవడమనేది వెళ్ళయిన సంవత్సరంలో జరుగనేలేదు

నెలాఖరు రోజయినా, ఈ రోజు భార్య పరిచర్యత పరమాన్నంతో భోజనం తినిపించింది భోజనంద్వగర అశ్చర్యపోయాడు. ప్రతి నెలాఖరు రోజుని అలాజరిగేదికాదు కానిరోజు ఆశ్చర్యపోయేరీతిగా వున్నాయి పదార్థాలన్నీ

అవలుపంగతి బయటపెట్టింది సబ్బలక్ష్మి పాయంత్రం విందుభోజనం ఎందుకుపన్నిందో స్పష్టంగా అర్థమయింది గోపాలానికి.

"టీవో! అప్పుడేఎడ్వాన్సులుక్కింగా లక్ష్మి, గొప్రకు జెతైదే శోకవంటి జీతాలు మనవి. మొదటితేదికి ముందు రోజే ప్రణాళికలు వేసుకుంటాం. కాని ఫస్టు తారీకున జరిగేది మధ్యతరగతి కుటుంబీకులలో జరిగేదే అది "రేపటి వంగతికదా చూద్దాంలే" కప్పదాటువేసి తప్పించుకో ప్రయత్నించాడు గోపాలం.

"చూద్దాం అంటే కుదరదండోయ్! వాలుగు నెలలనుంచి వాయిదా వేస్తూ వస్తారు తప్పకతప్పదు. వెళ్ళయి నంవత్సరమయినా వాపాలచ్చుటా-ముచ్చటాతీరు స్థారని ఏమేమో కలలుకన్నాను పరియైన ఫర్నిచరుండదు రేడియోఅయినా లేదు. మంగళసూ